SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 28 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 1 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131


# చరిత్ర సృష్టిద్దాం రండి

**పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు**

**జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ**



చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.

## రక్షణ, అంతరిక్ష,రంగాల్లో మహిళల దూకుడు

**అంతర్జాతీయ ఆర్య మహా సమ్మేళన్‌లో ప్రధాని మోడీ**

.. వివరాలు 2లో



# నిర్లక్ష్యం వీడండి

## అధికారుల్లో సమన్వయ లోపం

**వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది**

- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట, ఆస్తి నష్టం, రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల రిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుక మేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష



**హనుమకొండ :** 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో

మిగతా 2 లో

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తదితరుల హాజరు**



3

## ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

- మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్




## సలహాదారులుగా సుదర్శన్‌రెడ్డి

**సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌గాప్రేమ్‌సాగర్‌రావు**

ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు

కేబినేట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు

.. వివరాలు 2లో



## ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాత పెట్టండి

- పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి
- ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్‌రెడ్డి

2

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- నిధుల విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు

మిగతా 2 లో



## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్


- నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

3

**జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బీఆర్ఎస్**

రోడ్‌షోలో పాల్గొన్న కేటీఆర్

## అమెరికా- భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం



- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి

.. వివరాలు 4లో



## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు

.. వివరాలు 2లో

## నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి



- సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే
- నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు, వేగం పెంచాలి
- రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు వెంటనే న్యాయం
- సిఆర్‌డిఏపై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

5

## డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే

- టెక్నాలజీ ఎంత అవసరమో.. అంత డేంజర్
- యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి


డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు.




## చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో దోషులకు ఉరిశిక్ష

శిక్ష ఖరారు చేస్తూ కోర్టు సంచలన తీర్పు

5



01-11-25 Samayam_Layout 1 01-11-2025 05:49 Page 2



# సలహాదారులుగా సుదర్శన్‌రెడ్డి

## సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గాప్రేమ్‌సాగర్‌రావు




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్**

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు**



**హైదరాబాద్:** తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

# చంద్రబాబును చూసి నేర్చుకో

## బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 31 :** తెలంగాణ రాష్ట్రమంతా మొంథా తుఫాన్‌లో అల్లకల్లోలం అవుతోందని.. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏం చర్యలు చేపట్టారని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మొంథా తుఫాన్ చర్యలపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని చూసి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఏప్రిల్, మేలో కూడా అకాల వర్షాలు కురిశాయని.. ఆ సమయంలో పంట నష్టం జరిగితే సీఎం రేవంత్‌రెడ్డి రూ. 10 వేలు పరిహారం ఇస్తామని చెప్పారని.. ఇంకా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కేవలం పేపర్ స్టేట్‌మెంట్ మాత్రమే ఇస్తున్నారని.. ఆచరణలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తుఫాను, వర్షం తదితర విపత్కర పరిస్థితులపై అధికారులతో లెక్కలు తెప్పించుకోవడం.. తర్వాత గాలికి వదిలేయడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక.. ఎన్ని ఎకరాలకు పరిహారం ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలని, రైతులని ఆదుకోవాలనే ఆలోచన రేవంత్‌రెడ్డికి లేదన్ని ÷ర్ అయ్యారు. తడిసిన ధాన్యంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత దుర్మార్గమైన పాలన జరుగుతుందో ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. మొసలి కన్నీళ్లు కార్చి.. గాలి మోటార్లలో సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారని ఆక్షేపించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీ ఓట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న ఆటని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని.. ఆయనతో మంత్రిగా ఎలా ప్రమాణ స్వీకారం చేయించారని ప్రశ్నల వర్షం కురిపించారు. గో సంరక్షకులను తుపాకీతో కాలిస్తే ఇంకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం వెనుక మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఉన్నారని ఆరోపించారు. అసదుద్దీన్ డి ఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, మజ్లిస్ ఆడుతున్న నాటకాలని ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు రాజ్యాంగాన్ని ఇద్దరే చదివినట్లున్నారని విమర్శించారు. ఒక వర్గం మెప్పు కోసం కాంగ్రెస్ చేసే ప్రయత్నం చట్ట వ్యతిరేకమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్‌కి మజ్లిస్ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికలో ఎంఐఎం అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని నిలదీశారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కాకముందే మంత్రి పదవిని అసదుద్దీన్ ఇప్పించుకున్నారని విమర్శించారు. హిందువులను విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీ నేతలకి పట్టం కడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హిందువులే కాంగ్రెస్‌కి దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వబోతున్నారని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# నిర్లక్ష్యం వీడండి

మొదటి పేజీ తరువాయి



సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

# ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

**పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి**

**ఎందుకు అభివృద్ది చేయలేదో గట్టిగా అడగండి**

**నవీన్ యాదవ్ గెలిస్తే..అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్దిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్దిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని.. కానీ శ్రీగణెళిష్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి.. అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని.. అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు. సిఎం వెంట మంత్రి అజారుద్దీన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి



సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

# తెలంగాణలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, అక్టోబర్ 31 :** తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశుసంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది.

01-11-25 Samayam_Layout 1 01-11-2025 05:49 Page 3



# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

**10వేల కోట్లతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అంగీకారం**

**భూములు కేటాయించి సహకరించాలని ప్రభుత్వానికి సూచన**

**డిస్కమ్‌లను నష్టాల ఊబిలోకి నెడుతున్న తెలంగాణ ప్రభుత్వం**

**కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,అక్టోబర్31 :** నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం

కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్ కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.



## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

**నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్31 :** రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

## జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బిఆర్ఎస్

**రోడ్‌షోలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రచారం నిర్వహించారు. షేక్‌పేట డివిజన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన కేసీఆర్, భారత రాష్ట్ర సమితి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఓ కుటుంబం అని గోపీనాథ్ చెప్పేవారని.. మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సహజత్వం అదే చాయ్ కొట్టు, కిల్లీ కొట్టోళ్లను భయపెట్టే వాళ్లని నాయకులంటారా ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తున్నారు అటువంటి నాయకులు నిజంగా అవసరమా అని, ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

## ఏడాదిపాటు పటేల్ జయంతి ఉత్సవాలు

**యూనిటీ రన్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్:** ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన యూనిటీ రన్‌లో వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టికి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు. నిజాం నిరంకుశత్వంపై ఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు. యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు. పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు. ఇవాళ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే పటేల్ త్యాగఫలితమే అని తెలిపారు. నగరంలో అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

## రైతులను ఆదుకోవాలి

**ఎకరాకు 50వేల పరిహారం ఇవ్వాలి.. కల్వల మత్తడిని పరిశీలించిన కవిత**



**కరీంనగర్ :** తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళు అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరఫున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం




**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు తదితరుల హాజరు**

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

## ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

**మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు**

**తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు**

**కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు**

**మీడియాతో మంత్రి అజారుద్దీన్**


**హైదరాబాద్,అక్టోబర్ 31 :** మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.

01-11-25 Samayam_Layout 1 01-11-2025 05:49 Page 4



# అమితాబ్‌కు బెదిరింపులు

## భారీగా భద్రత పెంచిన కేంద్రం



**ముంబై:** బాలీవుడ్ బిగ్ బీ అమితా బచ్చన్ కు కేంద్ర భారీగా భద్రత పెంచనుంది. ఇటీవల పంజాబీ సింగర్, నటుడు దిల్జిత్ దోసాంజ్ ' కౌన్ బనేగా కోరోడ్ పతి' ఎపిసోడ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బిగ్ బీ కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నా డు. ఇది వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో అమితాబ్ కు బెదిరింపులు వచ్చాయి. బిగ్ బీ కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకోవడాన్ని ఖలిస్తానీ సంస్థ 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జే) తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ సంస్థ అధిపతి గురుపత్వంత్ సింగ్ పన్నూ, అమితాబ్‌ను గౌరవించడం అనేది 1984 సిక్కు వ్యతిరేక హింసలో చనిపోయిన వారిని అవమానించడమేనని ఆరోపించారు. అంతేకాకుండా, 1984 అల్లర్లను రెచ్చగొట్టడంలో అమితాబ్ కీలకపాత్ర పోషించారని, ఆయన అప్పుడు 'ఖూన్ కా బద్లా ఖూన్' అనే నినాదాన్ని ఇచ్చారని ఎస్ఎఫ్‌జే ఆరోపిస్తోంది. అయితే, బిగ్ బీ గతంలోనే ఈ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాల నేపథ్యంలో,ఖలిస్తాన్ చీఫ్ పన్నూ, నవంబర్ 1న ఆస్ట్రేలియాలో జరగనున్న దిల్జిత్ దోసాంజ్ మ్యూజిక్ కచేరీని అడ్డుకుంటామని బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశాడు. ఈ బెదిరింపులు దిల్జిత్ అభిమానుల్లో, అలాగే చిత్ర పరిశ్రమలో ఆందోళన కలిగించాయి. ఉగ్రవాద సంస్థ నుంచి వచ్చిన ఈ బెదిరింపులను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ వివాదాస్పద ఆరోపణలు, బెదిరింపుల నేపథ్యంలో అమితాబ్ బచ్చన్ భద్రతను కట్టుదిట్టం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం అమితాబ్‌కు ఏ స్థాయిలో భద్రత ఉంది, దాన్ని ఏ స్థాయికి పెంచబోతున్నారు అనే వివరాలు తెలియాల్సి ఉంది. దేశంలో సీనియర్ నటుడిగా, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వ్యక్తిగా బిగ్ బీ భద్రతను కట్టుదిట్టం చేయనుంది.

# అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

**ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం**

**పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు**

**రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి**



అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# భూదాన్ భూముల వ్యవహారం

## ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్:** భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17వ తేదీన సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం సస్పెండ్ చేసింది. నాగారం సర్వే నంబర్ 194, 195ల్లోని బ్యూరోక్రాట్స్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో బ్యూరోక్రాట్స్ ఆపిల్ చేశారు. ఈ నేపథ్యంలో ఆధారాలను పరిశీలించిన తర్వాత డివిజన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్‌లకు సర్వే నంబర్ 194,195 భూమి పట్టా భూములేనని జిల్లా కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181,182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై విచారణ జరపాలంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ వ్యవహారం గత కొద్ది కాలంగా హైకోర్టులో విచారణ జరుగుతోంది.

# వరదలో కొట్టుకుపోయిన యువతి మృతదేహం లభ్యం

## కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

**జనగామ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. భారీ వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుంటలు, చెరువులు నిండిపోయి ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలోనే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తిమ్మంపేట శివారులో వరదల్లో గురువారం ప్రేమ జంట గల్లంతయ్యింది. బోళ్లమత్తడి వద్ద ప్రేమికులు బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య బైక్‌తో సహా నీటిలో

కొట్టుకుపోయారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడగా.. శ్రావ్య గల్లంతయ్యింది. వరదల్లో గల్లంతైన యువతి మృతదేహం శుక్రవారం లభ్యమయింది. జిల్లాలోని శంకర్ తండా సమీపంలోని కుంటలో శ్రావ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసు అధికారులు.. మృతదేహాన్ని స్వగ్రామం దమన్నపేటకు తరలించారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియురాలి మృతితో ప్రియుడి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు

# చరిత్ర సృష్టిద్దాం రండి

**పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు**

**జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ**



**గాంధీనగర్ :** చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

# రక్షణ, అంతరిక్ష, రంగాల్లో మహిళల దూకుడు

## అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్‌లో ప్రధాని



**న్యూఢిల్లీ :** దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు. దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

# నిరాడంబరంగా నటుడు అల్లు శిరీష్ నిశ్చితార్థం

**హైదరాబాద్ :** నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నారు. ఈ క్రమంలో వీరి నిశ్చితార్థం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాలతోపాటు కొద్దిమంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో శిరీష్- నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. చిరంజీవి, నాగబాబు, రామ్‌చరణ్, వరుణ్ తేజ్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి సందడి చేశారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.





# కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం ఆదుకోవాలంటున్న రైతాంగం

**కరీంనగర్:** సైదాపూర్ లో కురిసిన భారీ వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు వడ్లు పోశారు. అయితే బుధవారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వెంకేపల్లి తుమ్మల చెరువు మత్తడి ఎక్కువ కావడంతో కట్టు కాలువలో ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి కట్టు కాలువ రెండు చోట్ల తెగిపోయింది. ఒక్కసారిగా వరద నీరు రావడంతో సైదాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద పోసిన సుమారు 200 ట్రిప్పుల వడ్లు నీట మునిగాయి. ప్రవాహం ఎక్కువ కావడంతో పెద్ద మొత్తంలో వడ్లు కొట్టుకు పోయాయి. పలువురు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి ఏడు కొనుగోలు కేంద్రం వద్దనే వడ్లు పోస్తామని, ఈసారి కట్టు కాలువ తెగడంతో మా కష్టం అంత నీటి పలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కట్టు కాలువ తెగడంతో వెంకేపల్లి, సైదాపూర్, జాగిరిపల్లి గ్రామాలలో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. కట్టు కాలువ మమ్మల్ని నట్టేట ముంచిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పట్టణంలో 202 మిల్లి మీటర్ల వర్షం నమోదుకావడంతో కల్వర్టుల వద్ద వరద నీటికి సైదాపూర్-హుజురాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే

**టెక్నాలజీ ఎంత అవసరమో.. అంత డేంజర్**

**యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి**




**హైదరాబాద్ :** డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ఏక్తా దివస్ 2025లో భాగంగా నె÷-లకెస్ రోడ్డులోని పీపుల్స్ ఎ÷-లాజాలో 'ఐక్యత రన్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు చిరంజీవి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీ హబ్ వద్ద నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ రితిరాజ్ పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి




**అమరావతి :** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు. అమరావతికి వరల్డ్‌క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండాలని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయించలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచుకోవలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని.. ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే.

# పార్టీ లైన్ ఎవరుదాటిని సహించేది లేదు

**అమరావతి :** పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు. టిడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాలపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు. శుక్రవారం టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు.

ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు సీఎం చంద్రబాబు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు



ఆదేశించారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు. కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికాన్ఫరెన్స్‌లో అందరిని కలపాలని ఆజ్ఞాపించారు. తన లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పుకొచ్చారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై తాను ఒక గంట సమయం కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా..? ..లేదా..? అనే అంశంపై టీడీపీ నేతలు అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు వారి వ్యక్తిగత పర్యటనలో భాగంగా యూకేకు వెళ్లనున్నారు. శనివారం రాత్రి తన సతీమణి భువనేశ్వరితో కలిసి లండన్ వెళ్లనున్నారు సీఎం. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్ -2025కు ఎంపికయ్యారు భువనేశ్వరి. ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ గోల్డెన్ పీకాక్ అవార్డుని ఆమె అందుకోనున్నారు. లండన్‌లో 4 తేదీన జరిగే రెండు అవార్డుల కార్యక్రమంలో చంద్రబాబు దంపతులు పాల్గొననున్నారు.

# బెల్టుషాపుల వల్లే కర్నూలు బస్సు ప్రమాదం

**వైకాపా నేతల పోలీసుల కేసు**

**27మందిపై కేసులు నమోదు**

**కర్నూలు :** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై ఫిర్యాదు అందడంతో కర్నూలు తాలుకా అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా 27 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ జాబితాలో ఆరే శ్యామల, సీవీ రెడ్డి, కందుకూరి గోపికృష్ణతోపాటు వైసీపీ అధికార ఎక్స్ పేజీ నిర్వాహకులు ఉన్నారు. ఈ కర్నూలు బస్సు ప్రమాదం బెల్టు షాపులు, కల్తీ మద్యం కారణంగానే జరిగిందంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. ఆ క్రమంలో కర్నూలు మండలం బి. తాండ్రపాడుకు చెందిన పేరపోగు వెనుములయ్య పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ ఫుటేజ్‌లు పరిశీలించారు. ప్రమాదానికి మద్యం తాగిన బైక్ నడిపిన శివశంకర్ అనే వ్యక్తి కారణమని తేల్చారు. అదే బైక్‌పై ప్రయాణించిన అతడి స్నేహితుడు ఎర్రి స్వామిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తాను కర్నూలు జిల్లాలో జరిగే కార్యక్రమానికి వెళ్లాల్సి ఉందన్నాడు. తనను డోన్‌లో దింపుతానని శివశంకర్ చెప్పాడంతో



అతడి బైక్ ఎక్కానన్నాడు. అనంతరం ఇద్దరం మద్యం తాగి.. శివశంకర్ తనను బైక్‌పై డోన్‌లో దింపేందుకు బయలుదేరాడని తెలిపాడు. అలా వెళ్తున్న క్రమంలో రోడ్డుపై డివైడర్‌ను బైక్ ఢీకొట్టిందని.. శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడని చెప్పాడు. ఈ ఘటనలో తనకు స్వల్పంగా గాయాలయ్యాయని పేర్కొన్నారు. అంతలో రహదారిపై ఉన్న శివశంకర్ మృతదేహాన్ని పక్కకు తీశానని చెప్పుకొచ్చాడు. రహదారిపై ఉన్న బైక్‌ను తీసే క్రమంలో పలు బస్సులు వేగంగా వెళ్లాయని పోలీసులకు చెప్పాడు. అంతలో కావేరీ ట్రావెల్స్ బస్సు.. ఈ బైక్‌ను ఈడ్చుకుని ముందుకు వెళ్లిందని.. ఆ క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసుకు ఎర్రి స్వామి వివరించాడు. అయితే పెట్రోల్ బంక్‌లో శివశంకర్ తన బైక్‌కు ఆయిల్ కొట్టించిన సీసీ ఫుటేజ్‌ను పోలీసులు విడుదల చేశారు. బెల్ట్ షాపులో విక్రయించిన కల్తీ మద్యం వీరు తాగడం వల్లే ఈ ప్రమాదం జరిగిందంటూ వైసీపీ ఒక విధమైన ప్రచారానికి తెర తీసింది. దీంతో వెనుములయ్య పోలీసులను ఆశ్రయించాడు.

# ఫొరెన్సిక్ అధికారికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

## అభినందించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫొరెన్సిక్ అధికారికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం దక్కింది. 2025 సంవత్సరానికి గానూ కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'కేంద్రీయ గృహమంత్రి దక్షిత' పతాకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫొరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ విభాగంలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి ఫణిభూషన్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఫణిభూషన్‌ని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అభినందించారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు. ఫణిభూషన్ ఎంపిక ఏపీకి గర్వకారణమని ఉద్ఘాటించారు. ఆయన అందించిన సేవలకు గానూ కేందప్రభుత్వం 'గృహమంత్రి దక్షత' పతాకాన్ని ప్రకటించిందని తెలిపారు. ఫొరెన్సిక్ విభాగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక సంస్కరణలు, నిధులు, శాస్త్రీయ పరికరాల లభ్యత, నేరస్థుల పరిశీలన, మార్గదర్శకాలు, త్వరితగతిన నేరస్థుల సందర్శన, నైపుణ్యసహిత నివేదికలు, దీర్ఘకాలిక జాప్య నివేదికలను తక్షణమే నివేదించటం వంటివి ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఫొరెన్సిక్ సైన్స్ లాబోరేటరీసంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో దేశంలోనే ప్రథమస్థానం సాధిస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం



మొదటి పేజీ తరువాయి

అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశర చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ



మొదటి పేజీ తరువాయి

మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్‌మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున:ప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది.నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్‌మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు

ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

# చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో దోషులకు ఉరిశిక్ష

## శిక్ష ఖరారు చేస్తూ కోర్టు సంచలన తీర్పు

**చిత్తూరు :** చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు దోషులకు ఉరిశిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెలువరించింది. సుమారు పదేళ్ల క్రితం 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య జరిగింది. నగర పాలక సంస్థ కార్యాలయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కేసులో ఐదుగురు నిందితుల ప్రమేయం ఉందని చిత్తూరులోని ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ మేరకు న్యాయస్థానంశుక్రవారం వారికి ఉరిశిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో తొలుత 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. కాసరం రమేష్(ఏ22) తనకు కేసుతో సంబంధం లేదని పిటిషన్ దాఖలు చేయగా అతడి పేరును తప్పిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్.శ్రీనివాసాచారి(ఏ21) కేసు విచారణ సాగుతుండగానే మృతిచెందారు. దాంతో 21 మంది నిందితులుగా ఉన్నారు. ఇందులో మేయర్ భర్త మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ(ఏ1), గోవింద స్వామి శ్రీనివాసయ్య వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్(ఏ2), జయప్రకాష్‌రెడ్డి అలియాస్ జయారెడ్డి(ఏ3), మంజునాథ్ అలియాస్ మంజు(ఏ4), మునిరత్నం వెంకటేష్(ఏ5)లు దోషులుగా తేలారు. దీంతో వారికి ఉరిశిక్ష విధించింది. దోషుల్లో ఏ1గా ఉన్న చింటూ రూ.70లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. కఠారి అనురాధ, మోహన్ వారసులకు రూ.50లక్షలు, గాయపడిన వేలూరి సతీష్ కుమార్ నాయుడికి రూ.20లక్షలు చెల్లించాలని స్పష్టం చేసింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న కఠారి మోహన్‌కు చింటూ మేనల్లుడు. వారి మధ్య వ్యక్తిగత, ఆర్థిక, రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో మేయర్‌గా ఉన్న అనురాధ, మేనమామ మోహన్‌ను అడ్డు తొలగించుకోవాలని చింటూ నిర్ణయించుకున్నాడు. 2015 నవంబరు 17న చింటూ, మరో నలుగురు బురఖాలు ధరించి తుపాకులు, కత్తులతో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోకి ప్రవేశించారు. కఠారి అనురాధపై చింటూ, మరికొందరు తుపాకులతో కాల్పులు జరపగా ఆమె అక్కడే నేలకొరిగారు. పక్క గదిలో ఉన్న కఠారి మోహన్‌ను కత్తులతో నరికారు. కొన ఊపిరితో ఉన్న మోహన్ వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు మరణించారు. మేయర్ దంపతులను చంపే క్రమంలో అక్కడే ఉన్న వేలూరి సతీష్ కుమార్ నాయుడినీ చంపేందుకు మంజునాథ్(ఏ4) యత్నించడంతో అప్పట్లో హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు. ఇందులోనూ నేరం రుజువైంది. హంతకులకు ఆయుధాలు సమకూర్చడం, ఆశ్రయం ఇవ్వడం, ధనసాయం చేశారని మిగిలిన 16 మందిపై పోలీసులు అభియోగం మోపగా విచారణలో రుజువు కాలేదు. దీంతో వారిని నిర్దోషులుగా పేర్కొన్నారు. పదేళ్లకు తీర్పు వచ్చిన ఈ కేసులో ఏకంగా 352 వాయిదాలు పడ్డాయి. 130 మంది సాక్షులను విచారించారు. ఏ3, ఏ4గా ఉన్న జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్.. అరెస్టు అయినప్పటి నుంచి జైలులోనే ఉన్నారు. ఉరిశిక్ష ఖరారైన నేపథ్యంలో దోషులకు వైద్య పరీక్షలు నిర్వహించి కడప జైలుకు తరలించనున్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**నేరెడ్మేట్, అక్టోబర్ 31 :** భారత్ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నేరెడ్మేట్ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ు "దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయాలు" అని తెలిపారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**ఏసీపి వెంకట్ రెడ్డి**



**నేరేడ్మెట్, అక్టోబర్ 31 :** దేశ సమైక్యతకు ప్రత్యేకంగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కుషాయిగూడ ఏసీపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ పేరుతో 2కే రన్ నిర్వహించారు. రాధికా చౌరస్తా నుండి రాచకొండ సిపి కార్యాలయం వరకు జరిగిన ఈ రన్ లో కుషాయిగూడ సిబ్బందితో పాటు సుమారు 300 మంది సిటిజెన్లు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర, ప్రముఖ గాయని సాహితీ తో పాటు నాయకులు కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న రాష్ట్రాలతో విభజించబడ్డ భారతదేశంలో ఒక మహాభారతంగా ఏకతా బంధంతో కట్టిపడేసిన నాయకుడు వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు తెలంగాణ ప్రజలను భారతీయులుగా వలచిన మహానేత వల్లభాయ్ పటేల్ సేవలు యుగ యుగాలపాటు స్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ ఏర్పాటు చేసిన బ్రేక్ పాస్ట్ ను ఆస్వాదించారు.

# అగ్ని ప్రమాదాల నేపథ్యంలో తీవ్రమైన ప్రాణ ఆస్తి నష్టం జరుగుతున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించిన

**-ఎస్ఎఫ్ఓ- పి ప్రభాకర్**



**కొడంగల్ మున్సిపాలిటీ(మం)అక్టోబర్,31,(సమయం న్యూస్) :** శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ బస్టాండ్ లో అగ్ని ప్రమాదాల నివారణ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి బస్సు డ్రైవర్లు మరియు కండక్టర్లకు వివరించడం జరిగింది. బస్సులలో ఫైర్ (Extin-Guisher) ఎక్స్టింగ్గుశెర్ అమర్చుకోవాలని అలాగే గ్లాస్ బీటింగ్ హేమర్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. అగ్ని ప్రమాదానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే ప్రమాదం జరిగిన వెంటనే ఓర్పుతో తడబడకుండా చాకచిఖ్యంగా ప్రయాణికులను కాపాడే విధంగా వారికి తగు జాగ్రత్తలను సూచించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం కొడంగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ పరిషత్ నగర అధ్యక్షుడిగా మజహర్ అలీ మీర్జా



**ఖమ్మం, అక్టోబర్ 31 (సమయం న్యూస్):** పంచాయతీ పరిషత్ ఖమ్మం నగర అధ్యక్షుడిగా మజహర్ అలీ మీర్జా నియమితులయ్యారు. పంచాయతా పరిషత్ చైర్మన్ ఎంఏ సమద్ మజహర్ అలీ మీర్జాకు నియామక పత్రాలను అందజేశరు. త్వరలో జరగనున్న కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నియమకం చేసినట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పంచాయతీ పరిషత్ చైర్మన్ ఎంఏ సమద్ కు ఈ సందర్భంగా మజహర్ అలీ మీర్జా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన విధులను నిబద్ధతతో నిర్వహిస్తానని మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు పాటుపడతానని తెలిపారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు

- పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు...
- బిజెపి నేత కొత్తపల్లి పద్మ



**జూబ్లీహిల్స్ అక్టోబర్ 31 సమయం న్యూస్ ప్రతినిధి, :** భారత మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఫతే మైదాన్ బషీర్బాగ్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి పరువు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకురాలు కొత్తపల్లి పద్మ మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వేలాది మంది మహిళా కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన ప్రధానిగా ఉన్న సమ యంలో అన్ని కులాల వారికి న్యాయం జరిగే చట్టాలను అమల్లోకి తెచ్చారని పేర్కొన్నారు, ఉమ్మడి రాష్ట్రాలను సైతం లెక్కచేయకుండా అభివృద్ధి తన లక్ష్యంగా భావించారు.

**జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కొత్తపల్లి పద్మ కృషి...** జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రచారాన్ని వేగవంతం చేశారు, కాంగ్రెస్ టీఆర్ఎస్ కంటే భారతీయ జనతా పార్టీ ప్రచారంలో నిమగ్నమయ్యారు, కిరాణా షాపులు, ఇండ్లలోకి వెళ్లి మహిళలకు పూసగుచ్చినట్లు కమలం గుర్తుకు ఓటు వేయాలని, అలాంటి సమయంలో బిజెపి మనకు అహర్నిశల అందుబాటులో ఉంటుందని కొత్తపల్లి పద్మ తెలిపారు, ఏ ఇంటికి ప్రచారానికి వెళ్లిన మహిళలకు పూసగుచ్చినట్లు చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్లకు గుర్తుండేలా చెబుతున్నారు, దీంతో ఓటర్లు ఎలాంటి పరిస్థితులను బిజెపికి



ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి. కే. లక్ష్మణ్. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్. రామచందర్రావు. మాజీ ప్రధాని వెంకయ్య నాయుడు. శేర్లింగంపల్లి నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, లతోపాటు కమలం నేతలు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మోంథా తుఫానుతో ఐదు లక్షల అన్నదాతల కుటుంబాలు ఆగం

**వరంగల్ అక్టోబర్ 31. (సమయం న్యూస్) :** ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పంటల నష్టం అంచనా వేయాలిఎకరాకు 30 వేల రూపాయల పరిహారం ఇవ్వాలి

పంట రుణాల రీ షెడ్యూల్ చేయాలిఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మోథా తుఫానుతో పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల సహాయాన్ని ప్రకటించి తక్షణమే అమలు చేసి భరోసా కల్పించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరగగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన మోథా తుఫానుతో 5 లక్షల మంది అన్నదాతల కుటుంబాల బ్రతుకులు ఆగమ్య గోచరంగా మారిందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అనేక కష్టాలను దాటుకుని పంటలు పండిస్తే చేతికి వచ్చే దశలో అధిక వర్షాలు, తుఫాన్లు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోథా తుఫానుతో రాష్ట్రంలోని వరంగల్ ఖమ్మం నల్లగొండ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలలో సుమారు పది లక్షల ఎకరాల్లో వరి పత్తి మొక్కజొన్న మిర్చి ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం నాలుగు లక్షల 47 వేల ఎకరాలలో దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కలు వేశారని ఇది సరైంది కాదని తక్షణమే క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన పంటలను నిర్దిష్టంగా అంచనా వేయాలని ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అలాగే వ్యవసాయ పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు




బాధిత ప్రజలను రైతులను కాపాడుకునే విధంగా ముందస్తు ప్రణాళికలను నిధులను సిద్ధం చేయాలని కోరారు. తెగిన చెరువులను కుంటలను కాలువలను రోడ్లను తక్షణమే శాశ్వత మరమ్మత్తులు చేయాలని నిరాశ్రయులైన బాధిత పేదలకు పునరావసం కల్పించి కనీస సదుపాయాలు అందించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు మహమ్మద్ ఇస్మాయిల్ సింగతి మల్లికార్జున్ నాగెల్లి కొమురయ్య వక్కల కిషన్ వద్ద్య తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం
- మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ

**నారాయణపేట జిల్లా,అక్టోబర్,31(సమయం న్యూస్)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు పోలీసు సిబ్బంది ఇలా 92 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని, వారు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ అన్నారు. అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మంవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్



ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు .పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,సీఐ లు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్ ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, నరేష్,రాము, రాజా శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు, తులసిన్య బ్లడ్ బ్యాంక్, స్టాఫ్, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

31-10-25 Samayam_Layout 1 10/31/2025 10:29 PM Page 7



# శంషాబాద్‌లో భరోసా కేంద్రాన్ని డిజిపి బి.శివధర్ రెడ్డి, ఐపిఎస్‌లు ప్రారంభం

- 17 పోలీస్ స్టేషన్ పరిమితులను
- కవర్ చేయడానికి సేవలు..





**శేరిలింగంపల్లి అక్టోబర్ 31 సమయం న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, బిసైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శంషాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను శుక్రవారం శివధర్ రెడ్డి, ఐపీఎస్, మహిళా భద్రతా విభాగం ఏడీజీపీ చారు సిన్హా, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో యోగేష్ గౌతమ్, ఐపీస్ డీసీపీ, రాజేంద్రనగర్) పాల్గొన్నారుబీ శ్రీమతి షేక్ సలీమా, ఐపీస్, ఎస్ పి ఉమెన్ సేఫ్టీ వింగ్, తెలంగాణ బి.రాజేష్, శంషాబాద్ జోన్ డీసీపీబీ కె. సృజన, డిసిపి, సైబరాబాద్ ఉమెన్ % చిల్డ్రన్ సేఫ్టీ వింగ్. కృష్ణ ప్రసాద్, ఏసీపీ, వి.శ్రీకాంత్ గౌడ్, ఏసీపీ, శంషాబాద్‌బీ కె.బాలరాజు, ఎస్హెచ్ఓ , రాజీయా పోలీస్ స్టేషన్‌బీ బి. జేమ్స్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, యాదియా, ఏ హెచ్ టి యూ ఇన్స్పెక్టర్. శిక్షణ పొందిన మహిళా సిబ్బందిచే నిర్వహిం చబడే ఈ కేంద్రం, న్యాయ సహాయం, వైద్య సహాయం, మానసిక సలహాలు బాధితులకు ప్రత్యేకించి పోక్సో చట్టం పరిధిలోకి వచ్చిన వారికి ప్రభుత్వ పరి హారంతో సహా సమగ్రమైనసమీకృత మద్దతును అంది స్తుంది. శంషాబాద్ భరోసా కేంద్రం రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంషాబాద్, ఆర్‌జీఐఏ, కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్, కొందుర్గ్, చౌదరిగూడ, కేశంపేట, కేశంపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌ల పరిధిలోని 17 పోలీస్ స్టేషన్ల పరిధిలో సేవలందిస్తుం దితల కొండపల్లి. శంషాబాద్ భరోసా సెంటర్‌లో రిసెప్షనిస్ట్, సెం టర్ కోఆర్డినేటర్-కమ్-అడ్మినిస్ట్రేటర్, లీగల్ కౌన్సెలర్, ఇద్దరు కౌన్సెలర్లు, సపోర్టర్ పర్సన్, ఏఎన్ఎం, అకౌంటె ంట్‌లతో కూడిన ఎనిమిది మంది సభ్యుల బృందం ఉంది. అదనంగా, ఎస్ ఐ. ఏ ఎస్ ఐ బృందాన్ని పర్యవేక్షిస్తారు .డీజీపీ బిశివధర్ రెడ్డి, ఐపీస్, పేర్కొన్నారు. భరోసా కేంద్రాలు ఒక-స్టాప్ సంక్షోభ సహాయక వ్యవస్థలుగా పనిచేస్తాయని, న్యాయం, రక్షణ. భావోద్వేగ సంరక్షణను ఒకే పైకప్పు క్రింద అందజేస్తాయి. ఈ కేంద్రాలు బాధితులకు ప్రాథమిక ఫిర్యాదు దశ నుండి విచారణ, విచారణ పరిహారం ద్వారా మద్దతునిస్తాయని,సంక్షోభ సమయాలలో ఏ స్త్రీ లేదా బిడ్డ ఒంటరిగా లేదా నిస్సహాయంగా భావించకుండా చూసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. కేంద్రాన్ని స్థాపించడంలో సమిష్టి కృషిని ఆయన ప్రశంసించారు, మహిళలు. పిల్లలను రక్షించడానికి. కరుణ ప్రభావవంతమైన చొరవగా అభివర్ణించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో త్వరలో భరోసా కేంద్రాలను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్ 2016లో ప్రారంభించిన భరోసా చొరవ, హింస లేదా బాధల వల్ల బాధిత మహిళలు. పిల్లలకు సమన్వయంతో కూడిన పోలీసు, న్యాయ, వైద్య మరియు మానసిక మద్దతు ద్వారా ఒకే పైకప్పు క్రింద సమగ్ర సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం, 33 భరోసా కేంద్రాలు 24 జిల్లాలు. ఆరు పోలీసు కమిషనరేట్‌లలో పనిచేస్తున్నరు, ఇవి పట్టణ గ్రామీణ ప్రాంతాలలో బాధితులకు అందుబాటులో ఉండేలా చూస్తాయి. తెలంగాణ ప్రభుత్వం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మద్దతుతో తెలంగాణ పోలీసులు నిర్వహించే ఈ కేంద్రాలను మహిళా భద్రతా విభాగం పర్యవేక్షిస్తుంది. బాధితుల-కేంద్రీకృత పోలీసింగ్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ అభ్యాసంగా గుర్తింపు పొందింది, భరోసా మోడల్ కారుణ్య ఆధునిక పోలీసింగ్‌కు చిహ్నంగా కొనసాగుతోంది. సైబరాబాద్ పరిధిలో కేంద్రం మూడో భరోసా సౌకర్యం. ఈ భవనాన్ని బంగారుతల్లి ఫౌండేషన్ స్పాన్సర్ చేసింది. దీనిని పివిఎన్ . ఇన్‌ఫ్రా, బీబీజీ ఈ ఉదాత్తమైన చొరవపై తెలంగాణ పోలీసులతో సహకరించడం పట్ల గర్వంగా ఉంది. భవిష్యత్ సంక్షేమ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. బీబీజీ ప్రతినిధులు, డైరెక్టర్. ప్రారంభోత్సవంలో మల్లికార్జున్‌రెడ్డి, సీఈవో ముకుంద్ తవాంగ్, వైస్ ప్రెసిడెంట్ (బంగారుతల్లి ఫౌండేషన్) పవన్‌కుమార్, సేల్స్ హెడ్ పి.శ్రీనివాసరావు, టీమ్ మెంబర్ కె. ఉష పాల్గొన్నారు. శంషాబాద్ భరోసా సెంటర్ విజయవంతంగా స్థాపనకు సహకరించిన భాగస్వాముల అందరికీ అభినం దనలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## ముఖ్యమంత్రి అదేశాలమేరకు గ్రామంలో మధ్యలో నుంచి 40 ఫీట్స్ ఫోర్ లైన్ రోడ్ వస్తుందని గ్రామస్తులకు తెలిపిన ఆర్&బీ ఎఇ శ్రీకాంత్



**దౌల్తాబాద్, మండలం, అక్టోబర్,31,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీకాంత్ డబల్ రోడ్డు ఇరువైపుల ఉన్న ఇల్లు వారికి నడిరోడ్డు మధ్యలో నుంచి 40 ఫీట్స్ ఫోర్ లైన్ రోడ్ వస్తదని అధికారులు సూచించడం జరిగింది. దీనిపట్ల కొందరు ఇల్లు పోవడం వల్ల వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇస్తామని చెప్పడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ మెంబర్ వీరన్న ఎక్స్ కోఆప్షన్ మెంబర్లు జాకీర్ మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ ఎంపిటిసి కే మంజుల దస్తప్ప కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శేఖర్ కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

## యువత సన్మార్గంలో ముందుకు సాగాలి

- తొగుట సీఐ లతీఫ్




**తొగుట అక్టోబర్ 31 సమయం న్యూస్** దేశానికి వెన్నుముక యువత అని, వారు సన్మార్గంలో నడిచినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని తొగుట సీఐ లతీఫ్ పేర్కొన్నారు.. దేశ తొలి హోంశాఖ మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవంను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొగుటలో పోలీస్ సిబ్బంది యువతతో కలిసి 2కే రన్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి రాంపూర్ దేవాలయం వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పై మద్యం, అశ్లీల సినిమాలు, సోషల్ మీడియా, ఆన్ లైన్ గేమ్స్, డ్రగ్స్ చాలా ప్రభావం చూపుతున్నాయని, వాటి నుంచి బయటపడి వారి బంగారు భవిష్యత్తు కోసం ముందుకు సాగాలన్నారు. 90 శాతం రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించడం వల్లనే జరుగుతున్నాయని, మైనర్లు వాహనం నడిపినా, మద్యం సేవించి వాహనం నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకున్నా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహా పురుషులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. కులం, మతం, ప్రాంతం సంబంధం లేకుండా జాతీయ సమైక్యత తో కలిసి మెలిసి ఉండలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తొగుట ఎస్సై రవి కాంతారావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు, పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు..

# దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం.

- జిల్లా కలక్టర్ సిక్తా పట్నాయక్
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.
- జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం.
- కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.










**నారాయణపేట జిల్లా,అక్టోబర్,31(సమయం న్యూస్):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం మరియు పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య లు పూలమాల ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్, మెయిన్ చౌక్ నుండి ఎస్పీ కార్యాలయం వరకు పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐఏఎస్,ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత మరియు దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో కలెక్టర్ ఎస్పీ లతోపాటు యువత 2 కే రన్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐఏఎస్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నందు యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈరోజు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని పౌరులతో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఎస్పీ కార్యాలయం వరకు 2%ని% రన్ నిర్వహించడం జరిగిందన్నారు. స్వతంత్ర అనంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి మరువలేనిదని ఆయన సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం 31 అక్టోబర్ ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే జరిగిందని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కా వాలని కోరారు .అదనపు కలెక్టర్ స చిత్ గంగ్వార్, అద నపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లిం గయ్య, సీఐ శివ శంకర్, ఆర్ఐ నరసి ంహ, ఎస్సై లు వె ంకటేశ్వర్లు, రాముడు,రాజునరేష్,పోలీసువిద్యార్థులు,యువత పాల్గొన్నార

## కేంద్రమంత్రిని కలిసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 31:** కేంద్ర మత్స్య శాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్పీ సింగ్ బాఘేల్ తో మెదక్ ఎంపీ రఘునందన్ రావు భేటీహైదరాబాద్ పర్యటనలో ఉన్న కేంద్ర మత్స్య శాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్పీ సింగ్ బాఘేల్ శుక్ర వారంరోజు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆహ్వానాన్ని స్వీకరించి ఆయన స్వగృహంలో లంచ్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు గజ్వేల్ పట్టణంలో చేపల మార్కెట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.5 కోట్లు కేటాయించాలని, అలాగే సంగారెడ్డి జిల్లా లో సంగారెడ్డి-పటాన్ చెరు మధ్య ఓపెన్ ఫిష్ మార్కెట్ కోసం రూ.1 కోటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి పత్రాలను కేంద్ర మంత్రికి అందజేశారు. ఎంపీ చేసిన విజ్ఞప్తికి కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బాఘేల్ సానుకూలంగా స్పందించి, మత్స్యకారుల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మోడ్రన్ హై స్కూల్ ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్( సమయం న్యూస్).:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని మోడ్రన్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.

పాఠశాల లో ఎస్. ఏ.1 పరీక్షలు నిర్వహణ ను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన గావించాలని అన్నారు

# ఆలయాల్లో చోరీ



**రాయపోల్,అక్టోబర్31:** రాయపోల్ మండలం లోని పెద్దమ్మ దేవాలయాల్లో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆయా ఆలయాల్లోని అమ్మవార్ల సొత్తులు, హుండిల్లోని నగదును దోచుకెళ్లారు. ఆలయ నిర్వాహకులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామ శివారు,లింగారెడ్డి పల్లి గ్రామ శివారు లోని పెద్దమ్మ దేవాలయాల్లో గురువారం ఉదయం ఆలయ పూజారులు పూజలు నిర్వహించి ఇంటికి వచ్చారు.శుక్రవారం సాయంత్రం ఇరు ఆలయ పూజారులు దేవాలయాలలకు వెళ్లి చూడగా ఆలయాల గేట్ల తాళాలు పగులగొట్టి ఉన్నాయి.లోపలికి వెళ్లి చూడగా అనాజిపూర్ పెద్దమ్మ దేవాలయం లో గర్భ గుడి లోని హుండీ తాళాలు పగులగొట్టి అం దులో ఉన్న సుమారు రూ.5000 లు అలాగే లింగారెడ్డి పల్లి లోని పెద్దమ్మ దేవాలయంలో అర్థతులం రెండు బంగారు పుస్తెలు, పావు తులం మెట్టెలు,15 తులాల వెండి హారం వీటి విలువ సుమారు రూ.30 వేల వస్తువులు దొంగలించినట్లు తెలిపారు. శుక్రవారం సంఘటన స్థలాలను గజ్వేల్ ఏసిపి నర్సింలు తొగుట సిఐ లతీఫ్ లు సందర్శించి గుడిలో దొంగలించిన వస్తువుల వివరాలను సేకరించారు. ఆలయ నిర్వాహకులు రాయపోల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మానస తెలిపారు.

# బొల్లారంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 31(సమయం న్యూస్) :**సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలాజీ నగర్ కాలనీలో ఉన్న భారతదేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానిక వాసులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని పేర్కొన్నారు. ఆమె రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. భారతదేశ తొలి మహిళా ప్రధానిగా ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో అజరామరమైన వ్యక్తిత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, రాంప్రసాద్, రఘు, శ్రీహరి, రమేష్, రతలు, సతీష్, సందీప్ రెడ్డి, ప్రభు, సమీర్, చెందనం, కుందనం, రాజు, రమణ, శివ రెడ్డి, భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే మా లక్ష్యం

- సమీకృత కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో సమీకృత భవనం



**పటాన్ చెరు, అక్టోబర్ 31(సమయం న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సమీకృత కార్యాలయ భవనాన్ని శుక్రవారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థల సౌజన్యంతో భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా నీటిపారుదల, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, అంగన్వాడి భాగాలకు చెందిన నియోజకవర్గ స్థాయి కార్యాలయాలు అన్నింటిని ఒకే భవనంలో కార్యకలాపాలు నిర్వహించేలా భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వ విభాగాలన్నింటికీ శాశ్వత ప్రాతిపదికన ఆధునిక వసతులతో భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందించిన ఆదిత్రి యాజమాన్యం నాగేశ్వరరావు, సురేష్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జీవనశైలి ఒత్తిడి హై బీపీ షుగర్ వయసు కారణంగావివిధ సమస్యలు ఉత్పన్నం



**ఖమ్మం ,అక్టోబర్ 31 : ( సమయం న్యూస్ )** ప్రస్తుత జీవన శైలి , అనుభవించే ఒత్తిడి , హై బీపీ , షుగర్‌తో పాటు వయసు రీత్యా కారణంగా ప్రతి మనిషి లో వివిధ సమస్యలు ఉత్పన్నం అవుతాయని సీనియర్ ఫిజియోథెరపిస్ట్ , డాక్టర్. కొప్పోజు సంతోష్ కుమార్ ( బి పి టి ,ఎం ఐ ఏ పి , ఎస్ వి ఐ ఎం ఎస్ ) తెలిపారు. ఖమ్మం నగరంలో ఫిజియోథెరపిస్టుగా 23 సంవత్సరాల అనుభవశాలి , సుమారు50 వేల మంది కీగల వివిధ సమస్యలను ఆయన పరిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో .. పలు విషయాల గురించి వివరించారు. ఫిజియోథెరపిస్టు మానవ శరీరంలో తలెత్తిన సమస్యలకు పరిష్కారం చేస్తాడని డాక్టర్ కే . సంతోష్ కుమార్ వెల్లడించారు. హై బీపీ , షుగర్ ,మెదడు నరాల చిట్లిపోవడం.. పక్షవాతానికి దారి తీస్తాయన్నారు. వివరంగా చెప్పాలంటే ఒక వైకల్యాన్ని బాగు చేసేది ఫిజియోథెరపిస్ట్ మాత్రమే. అమెరికాలో ఈ వైద్యానికి అధిక డిమాండ్ ఉందని చెబుతూ మరింత విస్తారంగా ఫీజియోథెరఫీ గురించి స్పష్టంగా తెలిపారు.ఫ్రాక్చర్స్ చోటు చేసుకున్నప్పుడు ఎముకలను అతికించడం అనే పనిని ఒక వైద్యుడు చేస్తే , ఒక ఫిజియోథెరపిస్టు తన వైద్యం , తన చిట్కాలు , సలహాలు , సూచనలు, జాగ్రత్తలు , న్యూట్రిషన్ విలువలతో కూడిన ఆహారం ... మేళ్ల మించి, ఎముకల అతుకుల ద్వారా కదలిక లేకపోవడం కారణంగా జాయింట్ పట్టుకోవడం సాధారణంగా జరిగే సందర్భంలో తిరిగి కదలిక తో పాటు బలం చేకూర్చే విధంగా చేయడం జరుగుతుందని సుదీర్ఘంగా వివరించారు. మోకాళ్లు బి కీళ్ల మార్పిడి ఆపరేషన్ అనంతరం పేషంట్‌సాధారణంగా నడవడానికి ఫిజియోథెరపిస్ట్ సేవలు అవసరమవుతాయన్నారు.ఇక్కడ ఫిజియోథెరపిస్టు కీలకపాత్ర పోషించడం జరుగుతుందని , ఈ డిస్క్ యధాతథంగా ఉంచడానికి ... ఏం చేయాలి ?ఏం చేయకూడదు ? అనే కాకుండా పలు అంశాలపై ఫిజియోథెరపిస్ట్‌చెప్పడం జరుగుతుందన్నారు. కండరాల నొప్పులు గల పేషెంట్లకు ఫిజియోథెరపిస్ట్ విధానాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వయసు వల్ల వచ్చే సమస్యలు జిరియాట్రిక్ ప్రాబ్లంని సృష్టిస్తాయనిఅంటూ వయసు పైబడిన రిత్యా ఎముకలు బలహీనం , కావడం కండరాల లో బలహీనత చోటుచేసుకోవడం జరుగుతుంటాయన్నారు. వీరికి న్యూట్రి షన్ ఆహారంలో మార్పులు , చాలా సాధారణ వ్యాయామంతో పాటు కొన్ని చిట్కాలు సలహాలు జాగ్రత్తలు చేస్తామన్నారు. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు , పక్షవాతం, ముఖపక్షవాతం, షుగర్ ,పేషెంట్స్ లో కలిగే గూడ నొప్పులు , బెనుకులు, నడుము నొప్పులు , సయాటికా , మడమ నొప్పులనుఅధునాత పరికరములతో నయం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఫిజియోథెరపీ వల్ల శరీరంలో పాడైన కండరాలు మళ్లీ బలోపేతం అవుతాయి. ప్రమాదాలు గాయాలు లేదా పక్షవాతం వచ్చిన వారిని సాధ్యమైనంత వరకు తిరిగి సాధారణస్థితికి తమ చికిత్స విధానం ద్వారా తీసుకొని రాగలతామని అన్నారు. ఈ చికిత్స శరీర నొప్పులు, మోకాళ్లు, మెడ, నడుముల నొప్పులను తగ్గిస్తుంది. ఇది మందుల ఉపయోగం లేకుండా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని చికిత్స విధానం. పక్షవాతం, స్పోర్ట్స్ గాయాలు, అర్ద రైటిస్ ,న్యూరోలాజిక ల్లేదా కండరసంబంధవ్యాధులకు ఇది ఉత్తమ చికిత్స. స్ట్రెచింగ్ ,మాన్యువల్ థెరపీ, హీట్ థెరఫీ ... ఇటువంటి పద్ధతుల ద్వారా మోకాళ్లు జాయింట్లు బలపడతాయి ఫంక్షన్ మెరుగుపడుతుంది అని వివరించారు. ఫిజియో థెరపీ అవసరం ఉన్న పేషెంట్లు క్లినిక్ కి రాలేని పక్షంలో ఇంటికి వచ్చి వైద్యం చేసే సదుపాయం కూడా తాము తమ క్లినిక్ లోఈ సేవలనుఅందుబాటులో ఉంచామని ప్రకటించారు.

# ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం

- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా
- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన
- “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐఏఎస్.



**వికారాబాద్ జిల్లా, అక్టోబర్,31(సమయం న్యూస్) :** “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ నారాయణరెడ్డి జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఐఏఎస్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.“రన్ ఫర్ యూనిటీ” వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని లి’జాతీయ ఐక్యతా దినోత్సవం’లిగా జరుపుకోవడం మనందరి అదృష్టం. ఈ ‘రన్ ఫర్ యూనిటీ’ వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి.స్వాతంత్ర్యం తరువాత, సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నాం.యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలి. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రీ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,డిటిసి డీఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ వీరేష్ ,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఆర్ఐ డేవిడ్,ఎస్సై లు, ఆర్ ఎస్సై లు,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,యువతి యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ చిత్ర పటాలకు నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు



**వరంగల్ అక్టోబర్ 31. (సమయం న్యూస్) :** వారి సేవలను గుర్తు చేసుకుంటూ, నివాళీలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు..భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూల మాలవేసి ఘనమైన నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహెూన్నత నాయకురాలు ఇందిరా గాంధీ.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఇందిరా గాంధీ.ఇందిరా గాంధీ గారి 41వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు.నాడు కాంగ్రెస్ పార్టీ శ్రీమతి ఇందిరా గాంధీ గారి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ మరియు వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుసాధ్యని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

31-10-25 Samayam_Layout 1 10/31/2025 10:29 PM Page 9



# నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- రన్ ఫర్ యూనిటీ 2కే రన్ ప్రారంభించిన పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, అక్టోబర్ 31(సమయం న్యూస్):**భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ 2కే రన్" కార్యక్రమాన్ని పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "భారతదేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమైంది. స్వాతంత్ర్యానంతరం అనేక దేశీయ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దేశ ఐక్యత, సమైక్యత కోసం ఆయన చూపిన త్యాగం చిరస్మరణీయం" అని పేర్కొన్నారు. జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో సిఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం గ్రామంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే బొల్లారం మున్సిపల్ పరిధిలో సిఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఖాజీపల్లి రింగ్ రోడ్డులో 2కే రన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల నుండి బొంతపల్లి కామన్ వరకు





రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ దేశ ఐక్యత, సమైక్యత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడ్డాయి.

# బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ ఆధ్వర్యంలో బాల్యవివాహాల
- నిర్మూలనపై అవగాహన సదస్సు

**శివంపేట్ అక్టోబర్ 31 (సమయం న్యూస్) :** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా



మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం డిడబ్ల్యూఓ హేమ భార్గవి మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూడిసిడబ్ల్యూ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఐక్యతా దినోత్సవం. భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి

- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**శేరిలింగంపల్లి అక్టోబర్ 31 సమయం న్యూస్. :**శేరిలింగంపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రక్కన గల భవిత కేంద్రంనందు వల్లభాయ్ పటేల్ జయంతి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటయ్య విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్లు, బిస్కెట్లు, పాప్ కార్న్ ప్యాకెట్లు మొదలగునవి పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతుడని కొనియాడారు. ఆయన భారత రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారు. ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్ గా కూడా వ్యవహరించారు. వారిని మహాత్మాగాంధీ సర్దార్ అనే బిరుదుతో సత్కరించారు. ఆయన స్వాతంత్ర్యానంతరం 500 లకు పైగా స్వదేశీ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం కావడానికి కీలక పాత్ర పోషించారు. అలాగే జనాఘడ్, హైదరాబాదు లాంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత వారిదేనని పేర్కొన్నారు. భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా మరియు కేంద్ర హోం శాఖామంత్రి ఈ దేశానికి విశేషమైన సేవలు అందించారు. ఆయనను ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకుడిగా పిలుస్తారు. ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు. పేదల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతియైన ఇందిరాగాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా మరియు అలీన దేశాల అధ్యక్షురాలిగా ఈ దేశానికి మరియు అలీన దేశాలకు



విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ఆమె ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాజ భరణాలు రద్దుతో పాటు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. ఆవిడ మన దేశం రక్షణరంగంలో పటిష్టత పొందడం కొరకు అణుపరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారు. ఆవిడ ఉగ్రవాదాన్ని, వేర్పాటు వాదాన్ని కఠినంగా అణచి వేశారు. పూర్వపు తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారకులయ్యారన్నారు. పేదల సంక్షేమానికి 'గరీబీ హటావో' నినాదంతో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ఈ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ధీరవనిత అని కొనియాడారు. ఆవిడ మన దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి. ఆవిడ ఉక్కుమహిళగా పేరుగాంచారు. ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు. ఆవిడ ప్రపంచస్థాయిలో శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచారు. పటేల్ ఇందిరాగాంధీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ధైర్యముగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని తెలిపారు. ఈ సందర్భంగా అందరిచేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, కృష్ణ. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత.



**రాయపోల్,అక్టోబర్31:**మండలం లోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రుకుంపురం మల్లవ్వ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల బిజేపీ ప్రధాన కార్యదర్శి నీల స్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన,వారి కుటుంబానికి రూ.5000 లు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట పుల్లె వెంకటి,కర్రోని యాదగిరి,గాండ్ల కనకయ్య,స్వామి,జోడు భాస్కర్,దాసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, అక్టోబర్ 31(సమయం న్యూస్) :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్ధిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావును పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు శుక్రవారం ఉదయం పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి కోకాపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లి, సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం హరీష్ రావు గారిని ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి,కుంచాల ప్రభాకర్,కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో నిలిచిన తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ

- 41వవర్ధంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ
- జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి



**పటాన్చెరు, అక్టోబర్ 31 (సమయం న్యూస్):**దేశచరిత్రలో నిలచిన తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అని సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. భారతదేశ ఉక్కు మహిళ, శక్తిశాలి నాయకురాలు, స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారి 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని టంగుటూరు అంజయ్య స్మారక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ మరియు పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోలుకూరి నర్సింహారెడ్డి పాల్గొని, ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇందిరా గాంధీ గారు పార్లమెంటు సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించి, బిడిఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, మహీంద్రా % మహీంద్రా వంటి పరిశ్రమలను స్థాపించి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ భారతదేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్రలో నిలిచారని, "గరీబీ హటావో" నినాదంతో సామాజిక సమానత్వానికి కృషి చేశారని, ప్రైవేట్ బ్యాంకులను జాతీయాకరించడం, విద్యుత్, సాగు నీరు, పారిశ్రామిక రంగాల అభివృద్ధి కోసం విశేషంగా సేవలందించారని తెలిపారు. దేశవ్యాప్తంగా 36 వేల మైళ్ల పర్యటన చేసి 300 సభల ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నేతగా ఇందిరా గాంధీ గారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. భావి ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, ఐఎన్టీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ రాజు, శ్రీధర్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

31-10-25 Samayam_Layout 1 10/31/2025 10:29 PM Page 10



# ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ సర్వ సాధారణం



**రాయపోల్, అక్టోబర్31:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ సర్వ సాదారణమని మండల విద్యాధికారి గంగి యాదగిరి అన్నారు. శుక్రవారం తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం. ముత్యంరెడ్డి పదవి విరమణ అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగ విరమన తప్పనిసరి అని ఇలాంటి ఉద్యోగం విరమణ పొందిన మీయొక్క జ్ఞాపకాలు, పిల్లలు ఉన్నతమైనటువంటి స్థానాల్లో ఉన్నప్పుడు వారి భవిష్యత్తు కోసం మీరు చేసిన సేవ చిరకాలం మిగిలిపోతాయన్నారు. తిరుమలాపూర్ పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయులుగా ముత్యం రెడ్డి విద్యార్థులకు విద్యాబోధన చేశారని,ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తిమ్మక్క పల్లి గ్రామానికి చెందిన ముత్యం రెడ్డి వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో విద్య బోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది జీవితంలో గొప్ప గొప్ప స్థాయికి ఎదగడానికి కృషి చేశారన్నారు. విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే గురువులకు ఏనలేని సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి కనకరాజు, రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు.



రాయపోల్ భారత తొలి ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా రాయపోల్ పోలీసుల ఆధ్వర్యంలో రాయపోల్ నుండి కొత్తపల్లి వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై మానస, పోలీస్ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ హైస్కూల్ లో జాతీయ ఐక్యత దినోత్సవం

- విద్యార్థులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర
- గురించి వివరించిన ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్



**కొడంగల్ మున్సిపల్(మం)అక్టోబర్,31(సమయం న్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలోని నవీన ఆదర్శ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ డివి.నరేష్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ఇద్దరు రైతులు మృతి





**వరంగల్ అక్టోబర్ 31. (సమయం న్యూస్):** పర్వతగిరి మండలం ఏనుగల్లు మాల్యా తండా పరిధి లోని పంచారాయి తండాకు చెందిన బానోత్ రాములు మరియు బానోత్ హల్య ట్రాక్టర్ లో మక్క జొన్నలు నింపుకొని ఏనుమాముల మార్కెట్ కు అమ్ముకోడానికి వెళుతుండగా ట్రాక్టర్ లోడు కూలి అక్కడికి అక్కడే రాములు మృతి చెందారు హల్య కొంచం ప్రాణాలతో ఉండగా హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గం మధ్య లో తుది శ్వాస విడిచారు ఈ వార్త తెలియగానే MGM మార్చర్ దగ్గరికి వెళ్లి క్షత గాత్రుల పార్థివ దేహనికి నివాళులు తెలీపీ రెండు కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన సొసైటీ ఛైర్మెన్ యం మనోజ్ గౌడ్ గారు వీరితో హరిలాల్ భాస్కర్ రవి లకుపతి మరియు బీక్య తదితరులు ఉన్నారు

# దోమడుగులో కాలుష్య వ్యతిరేక బైక్ ర్యాలీ

**- హెట్రో పరిశ్రమ మూసివేతకు డిమాండ్**




**పటాన్ చెరు, గుమ్మడిదల, అక్టోబర్ 31(సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామ ప్రజలు కాలుష్య వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ పరిసరాల్లో విచ్చలవిడిగా కాలుష్యాలను విడుదల చేస్తున్న పరిశ్రమలపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో వందలాది మంది రైతులు, యువత పాల్గొన్నారు. కాలుష్యంతో గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయని, పంటలు నష్టపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ, దోమడుగు సమీపంలోని హెట్రో పరిశ్రమ వ్యర్థ రసాయనాలను నిర్లక్ష్యంగా విడుదల చేయడం వల్ల నల్లకుంటలోని నీరు పూర్తిగా కలుషితం అయ్యిందని తెలిపారు. ఆ నీరు పొలాలకి చేరడంతో పంటలు ఎండిపోయాయని, నేల సారవంతం కోల్పోయిందని రైతులు వాపోయారు. పశువులు కూడా ఆ నీరు తాగి మరణిస్తున్నాయని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. పరిశ్రమ నిర్వహణపై పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని గ్రామ ప్రజలు విమర్శించారు.కాలుష్య వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, పర్యావరణం కాపాడే బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. పరిశ్రమలు లాభాల కోసం పర్యావరణాన్ని నాశనం చేయడం సహించేది కాదని హెచ్చరించారు. తక్షణం అధికారులను చర్యలు తీసుకోవాలని, హెట్రో పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేశారు. కాలుష్యాన్ని అరికట్టకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉగ్రరూపంలో కొనసాగిస్తామని హెచ్చరించారు. గ్రామస్తుల పోరాటానికి సమీప గ్రామాల ప్రజలు కూడా మద్దతు ప్రకటించారు. దోమడుగులో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీతో మొత్తం ప్రాంతంలో చైతన్యం నెలకొంది. ప్రజలు స్వచ్ఛమైన పర్యావరణం కోసం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.

# దేశ సమగ్రత యువత పాటు పడాలి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఐక్యతకు ప్రతీకగా నిలవడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.స్థానిక అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు రన్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూదేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం మంచి సందేశాన్ని ప్రజలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, భాషలు ఉన్నప్పటికీ పరస్పరం గౌరవం, సహకారంతో అన్ని వర్గాలు ఐక్యంగా జీవిస్తున్నాయని తెలిపారు. భారత యూనియన్‌లో ఉన్న అనేక సంస్థానాలు దేశంలో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాల వల్ల ఏర్పడ్డ ప్రజాస్వామ్య భారత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూసర్దార్ పటేల్ దేశ ఐక్యత కోసం అఖండ కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు భారత గౌరవం, సమగ్రత, ఐక్యత గురించి తెలుసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్, డీఎస్పీ సంపత్ రావు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు, పోలీసు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీసు దేశ సమగ్రతకు అంకితమవ్వాలి

**-వనపర్తి జిల్లా ఎస్.పి రావుల గిరిధర్**




**వనపర్తి జిల్లా అక్టోబర్ 31(సమయం):** ప్రతి పోలీసు దేశ సమగ్రతకు అంకితమవ్వాలనీ వనపర్తి జిల్లా ఎస్.పి రావుల గిరిధర్ అన్నారు.జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాచరిక రాష్ట్రాలను భారతదేశంలో విలీనం చేసి 'ఐక్య భారతం'గా తీర్చిదిద్దిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దక్కిందన్నారు.దేశ ఐక్యత అంటే కేవలం భూభాగాల కలయిక కాదు–మనసులు,ఆలోచనలు, చర్యలు ఒకే దిశగా సాగడమే నన్నారు.జాతీయ సమగ్రతను కాపాడడంలో ఉక్కుమనిషిగా పిల్లువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శంగా తీసుకోని ప్రతి పోలీసు సేవ దృక్పధంతో,నిబద్ధత విధులునిర్వహించాలన్నారు.అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు జిల్లా ఎస్పీ ప్రసంశ పత్రాలు,మెమోటోలు అందజేసి అభినందించారు.

వ్యాసరచన పోటీలలో అధికారుల ఇంగ్లీషు విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన కె.హిమబిందు ,శ్రీరంగాపూర్ ఎస్సై,డి.శశిధర్, వనపర్తి టౌన్ 2వ ఎస్సై, ఎండి.అంజద్, షీ టీమ్ ఎస్సై,తెలుగు విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచినఎం.స్వాతి,అమరచింత ఎస్సై

ఎం.జగన్ మోహన్,చిన్నంబావి ఎస్సై,వెంకటేష్, ఖిలాగణపూర్ ఎస్సై,ఆన్లైన్ వ్యాసరచన పోటీలలో ఇంగ్లీష్ విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన,ఎం.శ్రీజ,జాగృతి జూనియర్ కాలేజ్,వనపర్తి,వేణు ప్రసాద్,జాగృతి జూనియర్ కాలేజ్ వనపర్తి,లిఖిత జాగృతి జూనియర్ కాలేజ్–వనపర్తి,సౌమ్య, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, వనపర్తి,తెలుగు విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచినఎంమహిమ –ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, ఆత్మకూరు,ఎన్.సిరి,కేజీబీవీ గోపాల్పేట్, ఎం.భాగ్య–ప్రతిభ జూనియర్ కాలేజ్,కొత్తకోట,చందు శ్రీ నివేదిత డిగ్రీ కళాశాల,వ్యాసరచన పోటీలలో సిబ్బంది ఇంగ్లీష్ విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన కె.రషీద్ ఖాన్,ఏఆర్ కానిస్టేబుల్ వనపర్తి,సుజాత ,కానిస్టేబుల్ డీసీఅర్ బీ వనపర్తి కార్యాలయం, మహేష్,కానిస్టేబుల్ ఐటీ కోర్ టీం వనపర్తి,విగ్నేష్ కానిస్టేబుల్,వనపర్తిశివకుమార్,కానిస్టేబుల్ మదనాపూర్ పోలీస్టేషన్,వ్యాసరచన పోటీలలో సిబ్బంది తెలుగు విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన,మోహన్ రాథోడ్,కానిస్టేబుల్ ఆత్మకూరు పోలీస్టేషన్,మౌనిక, మహిళకానిస్టేబుల్ శ్రీరంగాపూర్ పోలీస్టేషన్,రాణి,మహిళ కానిస్టేబుల్ పెబ్బేర్ పోలీస్టేషన్,ప్రవీణ, మహిళకానిస్టేబుల్ వనపర్తి రూరల్ పోలీస్టేషన్ చెందిన వారు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీవీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,వనపర్తి సిఐకృష్ణయ్య,కొత్తకోట సిఐ రాంబాబు,రిజర్వు ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు ,శ్రీనివాస్, ప్రవేట్ కళాశాలల, యజమాన్యం, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి లో ఐక్యత కోసం 2కే రన్ ఎస్సై శివకుమార్



**పెద్దమందడి మండలం అక్టోబర్ 31(సమయం):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివాస్ వేడుకలలో భాగంగా పెద్దమందడి మండల కేంద్రంలో ఐక్యత కోసం2కే రన్ నిర్వహించరు.శుక్రవారం ఉదయం అంబేద్కర్ కూడలి నుండి గాంధీ కూడలి వరకు ఉత్సాహంగా పరుగులు నిర్వహించారు.ఎస్సై మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహానుభావులు దేశ ఐక్యతకు ప్రాణం పెట్టారు. యువకులు కూడా వారి స్ఫూర్తితో ఐక్యతకు ముందుకు సాగాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్ స్వామి,తన్వీర్ అహ్మద్,హేమ వర్ధన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,నరేష్ కుమార్, రాకేష్,టైలర్ రవి ,రాఘవేందర్,పోలీస్ సిబ్బం ది, ఆర్టికల్చర్ కాలేజ్ వ్యిర్థులు ,యువకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

01-11-25 Samayam_Layout 1 01-11-2025 05:57 Page 11





## కన్నీరు పెట్టుకున్న జేమిమా..


ఆస్ట్రేలియాపై మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్‌లో భారత్‌కు రికార్డు విజయాన్ని అందించిన తర్వాత జేమిమా రోడ్రిగ్జ్ తన పేరును క్రికెట్ అభిమానుల హృదయాల్లో, మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జేమిమా చేసిన పని భారత క్రికెట్ అభిమానులకే కాకుండా, ఆమె తండ్రికి కూడా గర్వించదగిన క్షణం. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించిన తర్వాత తండ్రీకూతుళ్లు కలిసిన ఆ క్షణం భావోద్వేగంగా మారింది. భారత్‌కు విజయం అందించిన తర్వాత జేమిమా రోడ్రిగ్జ్ ఒక వీడియో బయటపడిరది. అందులో ఆమె తన తండ్రిని కౌగిలించుకుని ఏడుస్తూ కనిపించింది. వీడియోలో కనిపించిన కన్నీళ్లు ఒక తండ్రి, అతని కుమార్తె ఆనందానికి సంబంధించినవి. అవి గర్వంతో కూడిన కన్నీళ్లు. ఇలాంటి రోజు కోసమే, ఇలాంటి అనుభూతి కోసమే జేమిమా తండ్రి తన కూతురును క్రీడాకారిణిగా మార్చారు. ఇలాంటి రోజు కోసమే జేమిమా బ్యాట్‌ను తన చేతుల్లోకి తీసుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో అన్ని కలలు, ఉద్దేశాలు ఒక్కసారిగా నెరవేరడంతో తండ్రి, కూతురు ఇద్దరూ తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయారు. తన తండ్రిని కౌగిలించుకుని జేమిమా రోడ్రిగ్జ్ అలా ఏడ్వడం మొత్తం కథను చెప్పింది. అయితే, జేమిమా ఈ భావోద్వేగ క్షణాలు తండ్రితోనే ఆగలేదు, కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఆ భావోద్వేగంలో ఆమెను కౌగిలించుకున్నాడు. తండ్రి తర్వాత జేమిమా తన తల్లిని కౌగిలించుకుని కూడా వీడియోలో భావోద్వేగానికి లోన్కెంది. అదే విధంగా ఆమె కుటుంబంలోని మిగిలిన వారిని కూడా కౌగిలించుకుంది. మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్ గెలవడం అంత సులభం కాదు. భారత జట్టు ఈ మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదిస్తోంది. ఛేజింగ్ మొదట్లోనే 13 పరుగులకే షఫాలీ, 59 పరుగులకే స్మృతి మంధాన వికెట్లను కోల్పోయింది. ఇద్దరు కీలక ఆటగాళ్ల వికెట్లతో భారత జట్టుపై సంకట పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అప్పుడే జేమిమా తన కెరీర్‌లోనే కాదు, ప్రపంచకప్‌లో కూడా మహిళా వన్డే క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన ప్రదర్శన చేసింది. నంబర్ 3లో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన జేమిమా రోడ్రిగ్జ్ చివరి వరకు అజేయంగా నిలిచి, జట్టుకు ఫైనల్ టికెట్ సాధించిపెట్టింది. భారత్ గెలవడానికి 339 పరుగులు చేయాల్సి ఉండగా, 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసింది. ఇందులో జేమిమా రోడ్రిగ్జ్ 134 బంతుల్లో 14 ఫోర్లతో 127 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడిరది. ఈ ఎప్పటికీ మర్చిపోలేని ఇన్నింగ్స్‌కు జేమిమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా లభించింది.

# 2వ టీ20లో భారత్ పరాజయం



- కుప్పకూలిన టీమిండియా టాపార్డర్
- హాఫ్ సెంచరీతో ఆదుకున్న అభిషేక్ శర్మ
- మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం
- ఖాతా కూడా తెరవని ముగ్గురు బ్యాటర్లు

ఆస్ట్రేలియా రెండో-20 మ్యాచ్‌లో భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడిరచింది. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను ఆపడానికి చాలా ప్రయత్నించారు, కానీ ఆస్ట్రేలియాను 4 వికెట్ల విజయానికి అడ్డుకోలేకపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కేవలం 125 పరుగులు మాత్రమే చేసింది, చిన్న లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 40 బంతులు మిగిలి ఉండగానే సాధించింది.ఆస్ట్రేలియా ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌ల ఓపెనింగ్ జోడీ కేవలం 4 ఓవర్లలోనే ఆస్ట్రేలియా స్కోరును 50 దాటించారు. హెడ్ 15 బంతుల్లో 28 పరుగులు చేసి అవుట్ కాగా, కెప్టెన్ మిచెల్ మార్ష్ 26 బంతుల్లో 46 పరుగులు చేసి దూకుడుగా ఆడారు. ఈ సమయంలో మార్ష్ 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు.జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడానికి చాలా ప్రయత్నించారు. బుమ్రా 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీయగా, మరో ఎండ్‌లో చక్రవర్తి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. ఇతర బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసినప్పటికీ, చాలా పరుగులు సమర్పించుకున్నాడు.భారత జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే పెద్ద స్కోరు చేయగలిగారు. అభిషేక్ దూకుడుగా ఆడుతూ 68 పరుగులు చేయగా, హర్షిత్ రాణా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 35 పరుగులు చేశాడు, కానీ బౌలింగ్‌లో చాలా పరుగులు ఇచ్చాడు. హర్షిత్ 2 ఓవర్లలోనే 27 పరుగులు సమర్పించాడు. ఆస్ట్రేలియా తమ సొంత మైదానంలో భారత జట్టును %్న%20 మ్యాచ్‌లో ఓడిరచడం ఐదు సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా చివరిసారిగా డిసెంబర్ 2020లో సిడ్నీలో తమ సొంత మైదానంలో భారత్‌ను ఓడిరచింది. ఇది టీ20 ఇంటర్నేషనల్‌లో ఆస్ట్రేలియాకు టీమ్ ఇండియాపై 12వ విజయం. ఆస్ట్రేలియాతో రెండో టీ20లో టీమిండియా కుప్పకూలింది. పరిస్థితులను గౌరవించకుండా దూకుడుగా ఆడిన భారత బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. హర్షిత్ రాణా(33 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) అతనికి అండగా నిలిచాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇందులో ముగ్గురు బ్యాటర్లు ఖాతా కూడా తెరవలేదు.ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(3/13) మూడు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీసారు. మార్కస్ స్టోయినీస్ ఒక వికెట్ తీసాడు. అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా రాణించడంతో టీమిండియా గౌరవ ప్రథమైన స్కోర్ అందగలిగింది. లేదంటే 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే శుభ్‌మన్ గిల్‌ను అంపైర్ ఔటివ్వగా రివ్యూతో బయటపడ్డాడు. కానీ మూడో ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్(5)ను హజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే సంజూ శాంసన్(2)ను నాథన్ ఎల్లీస్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ వెంటనే సూర్యకుమార్ యాదవ్(1), తిలక్ వర్మ(0)లను ఒకే ఓవర్‌లో హాజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. సూర్యకు ఒక లైఫ్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను ఇచ్చిన సునాయస క్యాచ్‌ను వికెట్ కీపర్ జోష్ ఇంగ్లీస్ వదిలేసాడు. కానీ మరుసటి బంతికే సూర్య ఈజీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో తిలక్ వర్మ వికెట్ పారేసుకున్నాడు. అక్షర్ పటేల్ క్రీజులోకి రాగా.. టీమిండియా పవర్ ప్లేలో 4 వికెట్లకు 40 పరుగులే చేసింది.ఆచితూచి ఆడిన అక్షర్ పటేల్(7) అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో భారత్ 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిరది. ఈ పరిస్థితిల్లో హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. తనద్కైన శైలిలో బౌండరీలు బాదిన అభిషేక్..23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో హర్షిత్ రాణా కూడా పరుగులు రాబట్టాడు. ఈ ఇద్దరూ 6వ వికెట్‌కు 56 పరుగులు జోడిరచిన తర్వాత హర్షిత్ రాణాను గ్జేవియర్ బార్ట్‌లెట్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన శివమ్ దూబే(4), కుల్దీప్ యాదవ్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. వరుణ్ చక్రవర్తి(0) సాయంతో అభిషేక్ శర్మ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని నాథన్ ఎల్లిస్ అద్భుతమైన యార్కర్‌తో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా రనౌటవ్వడంతో భారత్ 125 పరుగులకు కుప్పకూలింది.



## 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమి!

టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే రేర్ రికార్డ్‌కు బ్రేక్ పడిరది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడి శివమ్ దూబే అరుద్కైన ఘనతను అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రేర్ రికార్డ్‌కు తాజాగా బ్రేక్ పడిరది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే ఈ పరాజయంతో శివమ్ దూబే 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. శివమ్ దూబే ఆడిన గత 37 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. ఈ రికార్డ్‌తోనే అతన్ని అందరి టీమిండియా లక్కీ ఛార్మ్‌గా పరిగణిస్తారు. కానీ ఆసీస్ పేస్ జోష్ హాజెల్ వుడ్ దెబ్బకు లక్కీ ఛార్మ్‌కు కూడా ఓటమి తప్పలేదు. ఈ జైత్రయాత్రకు బ్రేక్ పడినా.. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడిగా శివమ్ దూబే నిలిచాడు. శివమ్ దూబే తర్వాత పాస్కల్ మురుంగి 27 మ్యాచ్‌లు గెలవగా.. జస్ప్రీత్ బుమ్రా 24 మ్యాచ్‌లు విజయం సాధించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే తాజా పరాజయంతోనే బుమ్రా జైత్రయాత్రకు కూడా బ్రేక్ పడిరది.019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శివమ్ దూబే..ఇప్పటి వరకు 43 టీ20లు ఆడాడు. ఇందులో వరుసగా 37 మ్యాచ్‌లు గెలిచాడు. 2019 డిసెంబర్‌లో త్రివేండ్రం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో శివమ్ దూబే చివరిసారిగా ఓటమిని ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత తాజా మ్యాచ్ వరకు తాను ఆడిన ప్రతీ మ్యాచ్ టీమిండియా గెలిచింది. గత రెండేళ్లుగా జట్టులో నిలకడగా అవకాశాలు అందుకుంటున్న శివమ్ దూబే.. భారత్ గెలిచిన టీ20 ప్రపంచకప్ 2024, ఆసియా కప్ 2025 జట్లలోనూ సభ్యుడిగా ఉన్నాడు. జస్ప్రీత్ బుమ్రా 2021 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ చేతిలో చివరిసారిగా ఓడాడు. ఆ తర్వాత తాను ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ భారత్ విజయం సాధించింది.

### అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాళ్లు

| | | |
|---|---|---|
| శివమ్ దూబే | 37మ్యాచ్‌లు | (2019-2025) |
| పాస్కల్ మురుంగి | 27 మ్యాచ్‌లు | (2022-2024) |
| జస్ప్రీత్ బుమ్రా | 24 మ్యాచ్‌లు | (2021-2025) |
| మనీష్ పాండే | 20మ్యాచ్‌లు | (2018-2020) |
| మహ్మద్ షెహ్జాద్ | 19మ్యాచ్‌లు | (2016-2021) |



## అభిషేక్ అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ

మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో అభిషేక్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ అర్ధశతకంతో అతను ప్రత్యేక రికార్డును నెలకొల్పాడు. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. భారత బ్యాటింగ్ తడబడుతుండగా, అభిషేక్ కంగారూ బౌలర్లను తీవ్రంగా దెబ్బతీశాడు. అభిషేక్ మాత్రం పూర్తిగా వేరే పిచ్‌పై ఆడుతున్నట్లు అనిపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను చేరాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. 2024లో గ్రాస్ ఐలెట్‌లో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 19 బంతుల్లో అర్ధ సెంచరీ చేశాడు. 2007లో డర్బన్‌లో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 20 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అభిషేక్ 23 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది ఆస్ట్రేలియాలో ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన అర్ధ సెంచరీ. గతంలో, సూర్యకుమార్ యాదవ్ 2022 %్న%20 ప్రపంచ కప్‌లో జింబాబ్వేపై ఇదే ఘనతను సాధించాడు.మ్యాచ్ విషయానికొస్తే, మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియా భారతదేశంపై గట్టి పోటీనిచ్చింది. ముఖ్యంగా జోష్ హేజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 13 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. హేజిల్‌వుడ్ శుభ్‌మాన్ గిల్‌ను ఐదు పరుగులకు అవుట్ చేశాడు. ఆ తర్వాత అతను ఒక పరుగు మాత్రమే చేసిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తిలక్ వర్మను హేజిల్‌వుడ్ అవుట్ చేశాడు. అతను ఖాతా కూడా తెరవలేకపోయాడు. భారత జట్టు 7.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 49 పరుగుల వద్ద ఇబ్బందుల్లో పడిరది. ఆ తర్వాత అభిషేక్ శర్మ 33 బంతుల్లో 35 పరుగులు చేసిన హర్షిత్ రాణాతో కలిసి 56 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

# టీమ్‌ఇండియా మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలు



ఏడుసార్లు ఛాంపియన్స్ ఆస్ట్రేలియాను సెమీఫైనల్‌లో ఓడిరచిన భారత మహిళా క్రికెట్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని అసాధారణ పోరాటంతో ఛేదించిన భారత్, మహిళల క్రికెట్?లోనే చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. ఈ అద్భుత విజయం తర్వాత టీమ్‌ఇండియా డగౌట్? భావోద్వేగంతో నిండిపోయింది. దాదాపు అందరు ప్లేయర్లు ఎమోషనల్కై ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. తొలుత ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసింది. అనంతరం భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. ఇది మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయవంతమైన ఛేదన. చరిత్రాత్మక విజయం సాధించిన మహిళల జట్టుపై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ, మాజీ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, యువరాజ్? సింగ్ తదితరులు భారత్?ను అభినందించారు. 'గొప్ప విజయం ఇది. ముందుండి నడిపించిన జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అభినందనలు. శ్రీ చరణి, దీప్తి శర్మ మీరు బంతితో అద్భుతం చేసి జట్టును ఆటలో నిలిపారు. త్రివర్ణ పతాకం గర్వంగా ఎగిరేలా చేయండి' అని సచిన్ ఎక్స్?లో పోస్టు చేశాడు. 'వెల్?డన్ టీమ్‌ఇండియా' అని మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్ తన ఇన్?స్టాగ్రామ్?లో పోస్టు షేర్ చేశాడు. 'టీమ్‌ఇండియా అద్భుతమైన జట్టు. ఫైనల్ మ్యాచ్??కు ఆల్ ది బెస్ట్' అని సూర్య ఇన్?స్టాలో స్టోరీ పెట్టాడు.'ఎప్పటిలాగే ఇది మరో సెమీఫైనల్. ఇందులో గెలిచి ఈజీగా ఫైనల్?కు చేరుకుంటామని ఆస్ట్రేలియా భావించి ఉంటుంది. కానీ సంచలనం సృష్టించేందుకు ఇదే అసల్కైన అవకాశం అని మన అమ్మాయిలు అనుకున్నారు. విమర్శలన్నింటికీ చెక్ పెడుతూ, అసల్కైన ఆట చూపించారు. అమ్మాయిల జట్టు పట్ల గర్వంగా ఉంది' అని సెహ్వాగ్ ఎక్స్?లో పోస్ట్ చేశాడు. 'మన అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదు. మహిళల జట్టు పట్ల గర్వంగా ఉంది. ఫైనల్?లోనూ ఇలాగే అదరగొట్టేయండి' అని హర్భజన్ రాసుకొచ్చాడు.'స్కోర్? బోర్డులోని నెంబర్ల కంటే కొన్ని విజయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఇది ఒకటి. అంతటి ఒత్తిడిలో ప్రపంచం మొత్తం చూస్తుండగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిజమైన నాయకురాలిలా ప్రశాంతత, ఆత్మవిశ్వాసంతో ఆడిరది. జెమిమా రోడ్రిగ్స్?కు తన జీవితంలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఇది. ఇలాంటి విజయాలు ఇంకా నమోదు చేయాలి' అని యువీ పోస్ట్? షేర్ చేశాడు. 'ఆస్ట్రేలియా వంటి బలమైన ప్రత్యర్థిపై మన జట్టు అద్భుత విజయం సాధించింది. భారీ టార్గెట్‌ను ఛేదించడం తేలికైన విషయం కాదు. ఇలాంటి తీవ్ర ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్ అద్భుతంగా ఆడిరది. ఆటపై అభిరుచి, గెలవాలనే తపన, గెలుస్తామనే నమ్మకం ఇందుకు కారణం. వెల్‌డన్ టీమ్‌ఇండియా' అని విరాట్ కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

# నవంబర్ 14 నుంచి ఆసియాకప్ ప్రారంభం

ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. టోర్నమెంట్ గ్రాండ్ ఫినాలే, ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ నవంబర్ 16న జరుగుతుంది. ఏసీసీ శుక్రవారం టోర్నమెంట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, శ్రీలంక, గ్రూప్ బీలో భారతదేశం, ఒమన్, పాకిస్తాన్, యూఏఈ ఉన్నాయి. గతంలో ఏసీసీ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌గా పిలిచే ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, శ్రీలంక 'ఏ' జట్లు పాల్గొంటాయి. హాంకాంగ్, ఒమన్, యూఏఈ అనే మూడు అసోసియేట్ జట్లు తమ ప్రధాన జట్లను బరిలోకి దింపుతాయి. నవంబర్ 14 నుంచి నవంబర్ 19 వరకు ప్రతిరోజూ రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత నవంబర్ 21న సెమీ-ఫైనల్స్, నవంబర్ 23న ఫైనల్ జరుగుతాయి. అన్ని మ్యాచ్‌లు ఖతార్‌లోని దోహాలో జరుగుతాయి. ఆసియా కప్ తర్వాత భారత్ %-% పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. 2025 ఆసియా కప్ తర్వాత భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. ఆసియా కప్ రెండు జట్ల మధ్య చాలా వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ మొహ్సిన్ నక్వీ నుండి ట్రోఫీని స్వీకరించకూడదని టీం ఇండియా నిర్ణయించింది. నక్వీ పాకిస్తాన్ హోంమంత్రి, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ కూడా. అంతకుముందు, టోర్నమెంట్ అంతటా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా భారత జట్టు ఈ వైఖరిని తీసుకుంది. పాకిస్తాన్, శ్రీలంక రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. ఎమర్జింగ్ టీమ్స్ టోర్నమెంట్ 2013 లో ప్రారంభించారు. ఇప్పటివరకు ఆరు ఎడిషన్లను చూసింది. ఇది టోర్నమెంట్ ఏడవ సీజన్ అవుతుంది. మొదట అండర్-23 టోర్నమెంట్‌గా ప్రారంభించిన తరువాత "%%ూ%%" జట్ల మధ్య పోటీగా విస్తరించారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్, శ్రీలంక అత్యంత విజయవంతమైన జట్లు, చెరో రెండు టైటిళు గెలుచుకోగా, భారత్, ఆఫ్ఘనిస్తాన్ ఒక్కొక్కసారి గెలిచాయి. గత ఛాంపియన్లుగా ఆఫ్ఘనిస్తాన్ బరిలోకి దిగనుంది. 2024లో ఒమన్‌లో జరిగిన చివరి ఎడిషన్‌ను ఆఫ్ఘనిస్తాన్ గెలుచుకుంది. ఫైనల్‌లో శ్రీలంకను ఏడు వికెట్ల తేడాతో ఓడిరచింది.

## భారత్-సౌతాఫ్రికా మధ్య టైటిల్ పోరు

మొత్తం 30 రోజుల పాటు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు, కొన్ని షాకింగ్ ఫలితాల తర్వాత ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలిపోయింది. నవంబర్ 2, ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనున్న ఫైనల్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య టైటిల్ కోసం పోరు జరగనుంది. డిఫెండిరగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై టీమిండియా చారిత్రక, ప్రపంచ రికార్డు విజయం సాధించడంతో ఈ ఫైనల్ ఖరారైంది. దీంతో 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళా క్రికెట్‌కు ఒక కొత్త ఛాంపియన్ లభించడం ఖాయమైంది. వరల్డ్ కప్ సెప్టెంబర్ 30న గౌహతిలో భారత్, శ్రీలంక మ్యాచ్‌తో ప్రారంభమైంది. అక్టోబర్ 30న డీవై పాటిల్ స్టేడియంలో టోర్నమెంట్ రెండో సెమీ-ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసి 338 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే జెమిమా రోడ్రిగ్జ్ రికార్డు సెంచరీ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత ఇన్నింగ్స్ సహాయంతో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఈ మ్యాచ్ గెలిచి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఫైనల్‌లో టీమిండియా ఆదివారం సౌతాఫ్రికాతో తలపడుతుంది. సౌతాఫ్రికా మొదటి సెమీ-ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడిరచింది. టీమిండియా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ఇది మూడోసారి. ఇంతకు ముందు 2017లో చివరిసారి ఫైనల్ ఆడిరది. అయితే మొట్టమొదట 2005లో భారత జట్టు వరల్డ్ కప్ గెలుచుకునే అవకాశం దగ్గర వరకు వచ్చింది. గత రెండు ఫైనల్స్‌లోనూ భారత జట్టు ఓటమిని ఎదుర్కొంది. 2005లో ఆస్ట్రేలియా చేతిలో, 2017లో విజయం అంచున ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కాగా, సౌతాఫ్రికా తొలిసారిగా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు, 2017, 2022లో రెండుసార్లు ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కానీ ఈసారి లారా వోల్వార్ట్ కెప్టెన్సీలో ఆఫ్రికా జట్టు తమ పాత లెక్కలను సరిచేసింది. ఈసారి ఫైనల్ చాలా ప్రత్యేకమైనది, ఎందుకంటే మహిళా క్రికెట్‌కు కొత్త ఛాంపియన్ లభించబోతోంది. సరిగ్గా 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహిళా వరల్డ్ కప్ ఫైనల్‌లో కొత్త ఛాంపియన్‌ను నిర్ణయించనున్నారు. ఇంతకుముందు 2000లో ఇలా జరిగింది. అప్పుడు న్యూజిలాండ్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడిరచి తొలిసారిగా, ఏకైకసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకు ముందు, ఆ తర్వాత కూడా కేవలం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే అన్ని టైటిళ్లను గెలుచుకున్నాయి. ఈ విధంగా ప్రపంచ క్రికెట్‌కు నాల్గవ ఛాంపియన్ జట్టు లభించనుంది. సీనియర్ క్రికెట్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య ఇది రెండవ ఫైనల్ మాత్రమే. చివరి ఫైనల్ 2024లో మెన్స్ %్న%20 వరల్డ్ కప్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగింది, అక్కడ భారత్ టైటిల్ గెలుచుకుంది. మహిళా క్రికెట్ విషయానికొస్తే అండర్-19 %్న%20 వరల్డ్ కప్‌లో ఈ ఏడాది భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన పోరులో భారత్ టైటిల్ విజయం సాధించింది. ఈ విధంగా దాదాపు ఏడాదిన్నర కాలంలో భారత్-సౌతాఫ్రికా మధ్య ఇది మూడవ వరల్డ్ కప్ ఫైనల్ కానుంది. ఈ వరల్డ్ కప్‌లో లీగ్ దశలో రెండు జట్ల మధ్య జరిగిన పోరులో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాన్ని నమోదు చేసింది



# వేడుకగా నారా రోహిత్ వివాహం

## హాజరైన నారా చంద్రబాబు దంపతులు

టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యాడు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అతిరథ మహారాధుల సమక్షంలో ప్రేయసి శిరీష మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్ లో నారా రోహిత్%–% శిరీష్ ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి%–%2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాలకృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గోని వధూవరులను దీవించారు.





# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్

నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండుల్కైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర విరీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ విరీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ విరీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.






# కొత్త అనుభూతిని పంచిన బాహుబలి..ది ఎపిక్

'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికీ వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేవిరీ జోడిరచలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏవిరీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తునప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేవిరీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్థంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్థంలోనూ చూపించారు. ప్రథమార్థంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్థంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి మరింత పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు.

'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్థాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివేశాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొస్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది. చాలా రోజుల తర్వాత పెద్ద తెరపైన ప్రభాస్ రాయల్ లుక్‌ని చూడటం అభిమానులకైతే ఓ పండగ అనుభవమే. ప్రభాస్ ని మళ్లీ అలాంటి డైనమిక్ లుక్‌లో, అంత హుషారుగా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆశని, ఉత్సుకతని రేకెత్తిస్తుందీ చిత్రం. భల్లాలగా రానా దగ్గుబాటిని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నట్టుగా ఆయన అభినయం మరోసారి మైమరిపిస్తుంది. కీరవాణి సమకూర్చిన సంగీతం కొత్త హంగుల్ని అద్దుకుని మరింత కొత్తగా వినిపించింది. నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉంది. మారిన సాంకేతికతకి అనుగుణంగా సంగీతం, విజువల్స్‌కు కొత్త హంగుల్ని సంతరించుకోవడం 'ది ఎపిక్'కి మరింతగా కలిసొచ్చింది. ఎడిటింగ్ బాగా కుదిరింది.

రెండు భాగాలను కలిపి ఒక సినిమాగా తీసుకొచ్చే ఓ కొత్త దారిని 'బాహుబలి: ది ఎపిక్' చూపించింది.



### దర్శకుడు ప్రశాంత్ వర్మతో

# డీల్ చేసుకోలే

## డివివి ఎంటర్‌టైన్‌మెంట్

దర్శకుడు ప్రశాంత్ వర్మ కు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ విరీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.

డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపారపరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసే ముందు అందులో నిజానిజాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ' , 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.

### పెద్ది కొరియోగ్రాఫర్‌గా

# జానీ మాస్టర్

## - రేప్ కేసు నిందితుడిని తీసుకోవడంపై రచ్చ

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'విరీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ విరీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**